మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

సోమవారం MONDAY 2.6.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 338 ‖ వెల (Price) రూ.6.50

సోమవారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-47. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: సప్తమి రాత్రి 8-35 వరకు. నక్షత్రం: మఖ రాత్రి 8-35 వరకు. వర్జ్యం: ఉదయం 10-14 నుంచి పగలు 11-56 వరకు. రాహుకాలం: ఉదయం 7-19 నుంచి ఉదయం 8-58 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-40 నుంచి పగలు 1-32 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-17 నుంచి సాయంత్రం 4-09 వరకు. అమృతకాలం: రాత్రి 8-23 నుంచి రాత్రి 10-04 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



## స్వయంపాలన స్ఫూర్తి కొనసాగాలి

- ప్రజల్లో ప్రభుత్వం విశ్వాసం నింపాలి
- ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్ › 3



యూకే పర్యటన ముగించుకుని డాలస్ చేరుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న తెలంగాణవాదులు

# డాలస్‌లో 'జై తెలంగాణ'

- అమెరికాలో తెలంగాణవాదుల అలయ్ బలయ్
- రాష్ట్రావతరణ, బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు
- కేటీఆర్‌కు అపూర్వ స్వాగతం పలికిన ఎన్నారైలు
- విమానాశ్రయం నుంచి పార్టీ శ్రేణుల భారీ ర్యాలీ
- 'టార్చ్‌బేరర్ ఆఫ్ తెలంగాణ' అంటూ నినాదాలు
- తెలంగాణ సాంస్కృతిక, కళారూపాల ప్రదర్శన
- గులాబీమయమైన పెప్పర్ ఎరీనా ప్రాంగణం

హైదరాబాద్, జూన్ 1 (నమస్తే తెలంగాణ): ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు.. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాలతో అమెరికాలోని డాలస్ నగర వీధులు, డాక్టర్ పెప్పర్ ఎరీనా ప్రాంగణమంతా 'జై తెలంగాణ' నినాదాలతో మార్మోగింది. అమెరికా గడ్డ మీద గులాబీ దళం అలయ్-బలయ్ తీసుకున్నది. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని తెలంగాణబిడ్డలు, తెలంగాణ నుంచి వెళ్లిన మాజీ మంత్రులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలతో డాలస్ పట్టణం సంబురంతో ఊగిపోయింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యేందుకు డాలస్‌కు చేరుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పార్టీ ఎన్నారై సెల్ గ్లోబల్ కో-ఆర్డినేటర్ › 2వ పేజీలో

## సుదీర్ఘ స్వప్నం.. సాకారమైన సుదినం


*2014 జూన్ 2.. ఆరున్నర దశాబ్దాల ఆకాంక్ష నెరవేరిన రోజు.. తెలంగాణ స్వరాష్ట్రమై నిలిచిన రోజు! ఈ నేల ఆత్మగౌరవం కోసం అలుపెరగని పోరాటం సాగించిన కేసీఆర్.. స్వరాష్ట్రాన్ని సాధించి, అమరులకు నివాళిగా అర్పించిన రోజు.. తెలంగాణకు ఇది 11వ పుట్టినరోజు. ఇది తెలంగాణ ఇంటిపార్టీ బీఆర్ఎస్‌కు రజతోత్సవ ఏడాది కూడా. ఏప్రిల్ 27న ఓరుగల్లు సభతో సంబురాలను ప్రారంభించుకున్నది బీఆర్ఎస్. అమెరికాలోని డాలస్‌లోనూ వేడుకలను నిర్వహిస్తున్నది. అటు రాష్ట్రావతరణను, ఇటు రజతోత్సవాలను కలిపి జరుపుతున్న వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు.*



## 70% యువతకు మొండిచెయ్యి

- 30 % మందికే యువవికాసం
- 16.23 లక్షల దరఖాస్తులు.. ఇచ్చేది 4.93లక్షల మందికే..
- జూన్ 2న అందిస్తామంటూ 2 నెలలుగా సర్కారు ప్రచారం › 5
- తాజాగా ప్రొసీడింగ్స్‌నిలిపివేత

నేటి నుంచి రిజిస్ట్రేషన్లకు **స్లాట్ బుకింగ్** › 5




# ఎల్లంపల్లిలో.. దొంగలు పడ్డారు!

### మాఫియా దందా.. రాజకీయ అండ

### బ్యాక్‌వాటర్‌కు భారీ అడ్డుకట్టలు

ఆసలే మాఫియా, దానికి కాంగ్రెస్ నేతలు తోడయ్యారు. ఫలితంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు జలాలకు అడ్డుకట్టలు వెలిశాయి. రైతుల పొలాలు చెరువుల చేపలయ్యాయి. అధికార బలమే ఆక్రమణలకు పాల్పడటంతో అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూస్తున్నది. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని పలు గ్రామాల్లో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌లో అక్రమణలు మొదలయ్యాయి.

*రైతులను భయపెట్టో, నచ్చజెప్పో పొలాలు లీజుకు తీసుకుంటున్న మాఫియా.. బ్యాక్‌వాటర్‌కు అడ్డకట్టలు వేసింది. మొత్తం 30 చెరువులను అక్రమంగా తవ్వి చేపలు పెంచుతూ ప్రాజెక్టు బహుళ ప్రయోజనాలకు డీలర్-లీడర్ ముఠా గండికొడ్తున్నది.*

## 150 ఎకరాలు ఆక్రమించి 30 చేపల చెరువుల నిర్మాణం

- రైతుల అవసరం అసరాగా అక్రమార్కుల ఆగడాలు
- కొన్ని పొలాల లీజు.. మరికొన్ని భూముల అక్రమణ
- ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌లో చేపల చెరువుల తవ్వకం
- కాంగ్రెస్ నాయకుల అండతో రెచ్చిపోతున్న మాఫియా

పెద్దపల్లి, జూన్ 1 (నమస్తే తెలంగాణ)/అంతర్గాం: పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. అంతర్గాం మండలం పొట్యాల నుంచి ముర్మూర్ వరకు సోమన్‌పల్లి కేంద్రంగా దాదాపుగా 150ఎకరాల్లో చేపల చెరువులను నిర్మించారు. పొట్యాల, సోమన్‌పల్లి, ఆకెనపల్లి, ముర్మూర్ శివారులో ప్రాజెక్టు భూముల్లో దందా కొనసాగుతున్నది. ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రాంతాన్ని కబ్జా చేసి, మట్టి కట్టలు › 7వ పేజీలో



ఎల్లంపల్లి బ్యాక్‌వాటర్‌లో భూములను కబ్జా చేసి తవ్విన ఓ చేపల చెరువు



# తుమ్మల నారాజ్..!

- సొంత సర్కారుపై మంత్రి అసంతృప్తి
- సాగు పథకాల అమలుపై అసహనం
- రైతుభరోసా ఆపివేతపై మండిపాటు
- తన శాఖ పథకాలకు నిధులు ఇవ్వకపోవడంపై సీఎంని నిలదీత
- ఇటీవలి సమీక్షలోనూ అసంతృప్తిని వెళ్లగక్కిన వ్యవసాయ మంత్రి

హైదరాబాద్, జూన్ 1(నమస్తే తెలంగాణ): వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నారాజ్ అయ్యారా? సొంత సర్కారు పనితీరుపై అసంతృప్తిగా ఉన్నారా? రైతులతో ముడిపడిన తన శాఖకు సంబంధించిన పథకాల అమలు తీరుపై ఆగ్రహంగా › 5వ పేజీలో

## ప్రభుత్వంపై వ్యతిరేకత నిజం!

- రుణమాఫీ, భరోసాకు మైలేజీ రాలేదు
- ముఖ్యమంత్రితో భేటీలో మంత్రుల మాట
- పనితీరు మెరుగుపడకపోతే కష్టమే..!
- విమర్శలను తిప్పికొట్టలేకపోతున్నం
- మంత్రులు బాధ్యత తీసుకోవాలి: సీఎం
- 4న ఢిల్లీకి రేవంత్.. శాఖల మార్పుపై చర్చ
- 5న రాష్ట్ర క్యాబినెట్ భేటీకి నిర్ణయం › 7



› 5

## ఎందుకింత ప్రజా వ్యతిరేకత?

- కాంగ్రెస్ నేతల మధ్య విభేదాలు దేనికి?
- కమీషన్ వసూళ్ల ఆరోపణల్లో నిజమెంత?
- కేసీఆర్‌కు నోటీస్‌పై రైతుల స్పందనేంది?
- పార్టీ నాయకులను ఆరా తీసిన మీనాక్షి

